https://teluguislam.net



# సిఫారసు-దైవ తిరస్కారుల పశ్చాత్తాపం

**86 వ అంశం :** పాపాత్ములయిన ముస్లింలు సయితం నరకం నుండి బయటపడటం చూసి దైవతిరస్కారులు పశ్చాత్తాపంతో, "అయ్యో! మేము కూడా ముస్లింలమయి ఉంటే ఎంత బాగుండేది" అని అంటారు.

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ مَا يَزَالُ اللهُ يَشْفَعُ وَ يُدْخِلُ الْجَنَّةَ وَ يَرْحَمُ وَ يُشَفِّعُ حَتَّى يَقُوْلَ مَنْ كَانَ مِنَ الْمُسْلِمِيْنَ فَلْيَدْخُلِ الْجَنَّةَ فَذَاكَ حِيْنَ يَقُوْلُ ﴿ رُبَمَا يَوَدُّ الَّذِيْنَ كَفَرُوْا لَوْ كَانُوْا مُسْلِمِيْنَ﴾ (2:15) رَوَاهُ الْحَاكِمُ (صحيح)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) కథనం: సిఫారసుల మూలంగా అల్లాహ్ నిరంతరం ముస్లింలను (నరకం నుండి వెలికితీసి) స్వర్గానికి పంపుతూ ఉంటాడు. అల్లాహ్ నిర్విరామంగా ముసింలపై తన కరుణాకటాక్షాలను కురిపిస్తూ ఉంటాడు. ఆఖరికి ఆయన "ముస్లిం అయిన ప్రతి ఒక్కణ్ణీ స్వర్గానికి పంపండి" అని ఆదేశిస్తాడు. ఆ సమయం గురించే దివ్యఖురాన్‌లో ఈ విధంగా చెప్పబడింది:

"ఆ సమయం ఎంతో దూరంలో లేదు. అప్పుడు దైవాన్ని తిరస్కరించిన వారే పశ్చాత్తాప పడుతూ, "అయ్యో! మేము ముస్లింలమయి ఉంటే ఎంత బాగుండేది" అని అంటారు.

*(హాకిమ్-సహీహ్)*★

**87 వ అంశం:** నరకంలో బహుదైవారాధకులు ముస్లింలను దెప్పిపొడుస్తూ, "మీరు నమ్మిన ఏకదైవతా విశ్వాసం ఎందుకూ పనికిరాకుండా పోయింది" అంటారు. అప్పుడు దేవుడు ఆ ఏకదైవారాధకులకు నరకం నుండి విముక్తి నొసగుతాడు.

عَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ فِيْ حَدِيْثِ الشَّفَاعَةِ قَالَ قَالَ رَسُوْلُ اللهِ ﷺ (( وَ فَرَغَ اللهُ مِنْ حِسَابِ النَّاسِ وَ أَدْخَلَ مَنْ بَقِيَ مِنْ أُمَّتِيَ النَّارَ مَعَ

★ *అల్ బానీగారి కితాబుస్సున్నహ్ గ్రంథం 392వ పుట.*

https://teluguislam.net



اَهْلِ النَّارِ ، فَيَقُوْلُ اَهْلُ النَّار : مَا أَغْنى عَنْكُمْ أَنَّكُمْ تَعْبُدُوْنَ الله عزوجل لا نُشْرِكُوْنَ بِهِ شَيْئًا ؟ فَيَقُوْلُ الْجَبَّارُ عَزَّوَجَلَّ فَبِعِزَّتِي لَأُعْتِقَنَّهُمْ مِنَ النَّارِ ، فَيُرْسِلُ إِلَيْهِمْ فَيُخْرِجُوْنَ وَقَدِ امْتَحَشُوْا فَيَدْخُلُوْنَ فِيْ نَهْرِ الْحَيَاةِ ، فَيَنْبُتُوْنَ فِيْهِ كَمَا تَنْبُتُ الْحَبَّةُ فِيْ غُثَاءِ السَّيْلِ ، وَ يُكْتَبُ بَيْنَ اَعْيُنِهِمْ : هَؤُلَاءِ عُتَقَاءُ الله عَزَّوَجَلَّ ، فَيُذْهَبُ بِهِمْ فَيَدْخُلُوْنَ الْجَنَّةَ ، فَيَقُوْلُ لَهُمْ اَهْلُ الْجَنَّةِ : هَؤُلَاءِ الْجَهَنَّمِيُّوْنَ ، فَيَقُوْلُ الْجَبَّارُ : بَلْ هَؤُلَاءِ عُتَقَاءُ الْجَبَّارِ عَزَّوَجَلَّ .)) رَوَاهُ اَحْمَدُ (صحيح)

హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం సిఫారసుకు సంబంధించిన హదీసులో దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దేవుని లెక్క తీసుకోవటం పూర్తయిన తర్వాత నా అనుచర సమాజంలోని తతిమ్మా ప్రజలు నరకవాసులతో పాటు నరకంలో వేయ బడతారు. అక్కడ నరకవాసులు (ముస్లింలను అపహాస్యం చేస్తూ), "మీరు అల్లాహ్‌ను ఆరాధించే వారు. కాని మీరు చేసిన (స్వచ్ఛమైన) దైవారాధన కూడా (ఈ రోజు) మీకు పనికి రాలేదు" అని అంటారు.

అప్పుడు దేవుడు, "నా గౌరవౌన్నత్యాలు సాక్ష్యం! నేను వారిని తప్పకుండా నరకం నుండి విముక్తం చేస్తాను" అంటాడు. ఆ తర్వాత వారి దగ్గరికి తన దూతల్ని పంపుతాడు. వారు ఆ ముస్లింలను నరకం నుండి బయటికి తీసుకువస్తారు. వారు అప్పటికే కాలి బొగ్గుమాదిరిగా అయిపోయి ఉంటారు. వారిని (స్వర్గ ద్వారం దగ్గర ఉండే) 'జీవసెలయేరు' లో పడవేయటం జరుగుతుంది. ఆ సెలయేరులో పడగానే, నది ఒడ్డున విత్తనాలు మొలకెత్తి సస్యశ్యామలమైనట్లు వారు నవనవలాడుతూ లేస్తారు. వారి కళ్ళ మధ్యన (అంటే నుదుటి మీద) "వీరు అల్లాహ్ చేత విముక్తి నొందబడినవారు" అని రాసి వుంటుంది. వారిని తీసుకెళ్ళి స్వర్గంలోకి ప్రవేశింపజేయడం జరుగుతుంది. స్వర్గవాసులు వారిని, 'నరకవాసులు' అని పిలుస్తారు. అప్పుడు దేవుడు వారిని వారిస్తూ, "కాదు, వీరు మహోజ్వలుని చేత విడిపించ బడిన వారు" అని చెబుతాడు. (అహ్మద్)★

اَلْحَمْدُ لِلّٰهِ الَّذِیْ بِنِعْمَتِهٖ تَتِمُّ الصَّالِحَاتُ وَ اَلْفُ اَلْفِ صَلَاةٍ وَ سَلَامٍ عَلٰى اَفْضَلِ الْبَرِيَّاتِ وَ عَلٰى آلِهٖ وَ اَصْحَابِهٖ اَجْمَعِيْنَ بِرَحْمَتِكَ يَا اَرْحَمَ الرَّاحِمِيْنَ

"అల్‌హమ్దు లిల్లాహిల్లజీ బినీమతిహీ తతిమ్ముస్సాలిహాతు
వ అల్ఫు అల్ఫి సలాతిన్ వ సలామిన్ అలా
అఫ్‌జలిల్ బరియ్యాతి వ అలా ఆలిహీ వ అస్‌హాబిహీ
అజ్‌మయీన్ బిరహ్మతిక యా అర్‌హమర్రాహిమీన్".

★ అల్ బానీగారి కితాబుస్సున్నహ్ గ్రంథం 393వ పుట.